# ★ జీవితపు విలువలు ★

★ భమిడిపాటి జగన్నాధరావు ★

ఒక్కగానొక్క పిల్ల వున్న తల్లిదండ్రులు ఆ పిల్లని చాల ముద్దుగా, మురిపెంగా పెంచుకుంటారు.

ఒకే ఒక పిల్లవున్న వాళ్ళకి చాలా డబ్బు వుంటుంది మామూలుగా

రేఖ తండ్రికి ఆయన తండ్రి బోలెడంత సంపాదించి ఇచ్చి 'వెళ్ళాడు.'

ఆమె హైస్కూలు చదువు అవగానే రేఖ తల్లి "మంచి సంబంధం చూసి పిల్లదానికి పెళ్ళి కాస్త అయిందనిపించేయకూడదూ?" అనుకుంది.

అనుకున్న సంగతి కాస్త భర్త చెవిని వేసింది.

"పిల్ల ఏమంటుందో కనుక్కోనీ... అసలు అప్పుడే ఎందుకోండేమో" అన్నాడు తండ్రి ధలోక్తిగా.

"వూరుకో నాన్నా నువ్వెప్పుడూ ఇంతే" అనలేదు రేఖ.

ఊహూ సిగ్గుపడిపోయి 'ఇదై'పోయిందన్న విషయానికి కూసెనమ్మదగినంత సాక్ష్యం లేదు.

చెక్కిళ్లు ఎఱ్ఱబడ్డాయనడానికి కూడా దాఖలా లేదు

మొత్తంమీద మోతాదుగా సిగ్గుపడే వుంటుంది.

"సమయం ఇంకా... అఘాయిత్యం మాటలు. అప్పుడే ఎందుకోసం వోహాటా" అంది తల్లి.

"తొందరెందుకు. చదువుకోనీ....కాలేజీలో చేర్పిద్దాం"

కాలేజీలో చేరగానే రేఖ తన అందానికున్న విలువ చాలా మట్టుకు తెలుసుకొంది.

"కాలేజీలో కల్లా రేఖ అందం చాలా గొప్పది" అనుకున్న వాళ్ళు చాలామంది.

అనుకున్న వాళ్ళు వూరుకోలేక పోయారు — ఎంతో మధురంగా ప్రేమలేఖలు సాగించారు

మొదట్లో ఆ వుత్తరాల కట్టలు చూసి ఆమె కంగారుపడినా, రానురాను అలవాటు పడిపోయింది.

ఏదో రామాయణమంతా మూడు ముక్కల్లో చెప్పినట్టుగా అన్ని వుత్తరాల్లోనూ సారాంశమొకటే "నీ అందం చాలా గొప్పది. నా హృదయం నీ కర్పిస్తున్నాను నన్ను కనికరించవూ" అని.

కొన్ని కాంఫుల్ గా చదివి తర్వాత మానుకుందామె

ఉత్తరాల ద్వారా కాకుండా ఎదురుగుండా వచ్చి చెబితే తనకి నచ్చితే ఒప్పుకోడానికేమీ అభ్యంతరం లేదామెకు.

ఈ సంగతి ఆమెకు తెలిసినంత బాగా ఇతరులకు తెలీకపోడం చేత వచ్చిన బాధ ఇది.

## 2

ఇంటర్ పాసై బి. ఏ. లో చేరిన రేఖకి గొప్ప సమస్య వొచ్చి పడింది క్లాస్ మేట్ చంద్రశేఖరం తన్ని ప్రేమించానని చెప్పలేదు తను అతన్ని ప్రేమిస్తోందో లేదో ఆమెకే తెలీదు అతను తియ్యగా మాట్లాడుతాడు. గొప్పగా కవిత్వం రాస్తాడు.

అతని కవిత్వం చూసి ఆమె తలకిందులవలేదు...అతను రాసింది చాలమట్టుకు ఆమె కర్థంకాలేదు ఏంచూసి అతన్ని మొదట్లో తనతో అంత చనువుగా మాట్లాడనిచ్చిందో ఆమె తర్వాత ఆలోచించినా తెలిసికోలేకపోయింది.

ఉత్తరాల్లో విసిగెత్తిపోయిన రేఖ మొదటి సారిగా ధైర్యంగా కళ్ళల్లోకి చూస్తూ మాట్లాడిన శేఖరాన్ని మెచ్చుకోకుండా వుండలేక పోయింది...అది ఆమె వయసులోని శక్తి అది తెలీకే ఆమె ఎందుకు శేఖరంతో చనువుగా వుంటున్నానని ఆమె చాల మాట్లు ప్రశ్నించుకొంది.

శేఖరాన్ని రేఖకి మొదటిసారిగా ఆమె ఫ్రెండు 'సుశీ' పరిచయం చేసింది. "చాలా బాగా కవిత్వం రాస్తాడు మా కజిన్"

ఆ రోజున అతను మాట్లాడిన విధం చూసి రేఖ ఆశ్చర్య పోయింది. ఎన్నాళ్ళనుంచో పరిచయమున్న వాడిలా మాట్లాడాడు.

"శేఖరం రాసిన కవిత్వం వింటావా" అంది సుశీ.

"ఇప్పుడొద్దు. మూడ్ లో లేను" అన్నాడు శేఖరం.

"మా ఇంటికి సాయంత్రం 'టీ' కి రండి— అక్కా వీలుగా వుంటుంది" అంది రేఖ.

అంతే. 'ఎరేంజ్' చేసిన రేఖకి చాలా ఆశాభంగమైంది-సుశీ వొచ్చి "నేనివాళ రాలేను" అని శేఖరం చీటీ పంపించాడంది.

రెండోరోజు క్లాసులో "ఎందుకు రాలేకపోయారండీ" అంది.

"చెప్పమంటారా?"

"అభ్యంతరమైతే వొద్దు"

"అభ్యంతరం వుండని కాదు గానీ... చెప్పలేను"

ఈసారి మరీ ఆశ్చర్య పడింది రేఖ. తనింటికి రమ్మంటే అనుకొన్న టైముకంటె గంట ముందొచ్చే వాళ్ళు లక్షల మంది వున్నారు. పిలిస్తే రాకపోయి పైగా కారణం చెప్పలేదు.

"పోనీ రేపు రండి"

"ష్యూర్ — రేపు సాయంత్రం ఐదు గంటలకి?"

## 3

సరిగా ఐదు గంటలూ అయింతర్వాత వచ్చాడు శేఖరం. టీ తాగుతూ "మీ రచనలు తెచ్చారా?" అంది.

"అవి ఎందుకు?...మిమ్మల్ని చూస్తుంటే కవిత్వ మొస్తుంటే"

చాల ఖంగారు పడింది రేఖ. అంతమాటఅని అలా కళ్ళల్లోకి చూస్తాడేం? తల దించుకొని ఎత్తితే అతని కళ్ళతో తన కళ్ళు ఎక్కడ కలుస్తాయోనని—

"పంచదార కావాలా?" అంది.

"వద్దు. ఇప్పటికే చాలా మధురంగా వుంది—ఇక భరించలేను."

టీ తాగి పనుందంటూ ఐదు నిమిషాల్లో వెళ్ళిపోయాడు శేఖరం.

పెద్ద "ప్రాబ్లమ్" ఐంది అతని ప్రవర్తన రేఖకి.

ఆ తర్వాత వాళ్లు చాలా మాట్లు కలుసుకొన్నారు. ఓ రోజున మాటా తాప్డగా





మీ క్రొత్త బుష్ షర్టు
క్రుంగకుండా ఉండుటకు
'సాన్ఫొరైజ్డ్'
గురుతును గమనించండి

మామూలు బట్టతో తయారైన
దుస్తులు క్రుంగిపోవును.
కొంచెము క్రుంగినా సరే మీ
మంచి బుష్ షర్టు పాడయి
పోతుంది. కాని మీరు కొనే ప్రతి
దుస్తుమీద 'సాన్ఫొరైజ్డ్' గురుతును
గమనిస్తే మీ దుస్తులు చాలనట్లుగా
ఎన్నటికీ క్రుంగవు!

'సాన్ఫొరైజ్డ్' గుర్తుగల బట్ట ముందుగానే,
పూర్తిగా క్రుంగించబడినది. ఎన్నో సార్లు
ఉతికినా కూడా మీ దుస్తులు చాలనట్లుగా
ఎన్నటికీ క్రుంగవు.

'సాన్ఫొరైజ్డ్' గురుతును ఎల్లప్పుడూ
గమనించండి!




సాన్ఫొరైజ్డ్ సర్వీస్, 'పారిజాత్', నేతాజీ సుభాష్ రోడ్,
మెరీన్ డ్రైవ్, బొంబాయి 2

రేడియో సిలోన్‌లో 'సాన్ఫొరైజ్డ్-కె-మెహమాన్' ప్రోగ్రామును వినండి.
ఆదివారములు మధ్యాహ్నము 12-45 గం॥లకు 31 మీటర్లమీద
మంగళవారములు రాత్రి 7-30 గం॥లకు 41 మీటర్లమీద.

ACP 1826


# జీవితపు విలువలు

అన్నాడు శేఖరం: "మీ కళ్లల్లో భరించ లేనంత కాంతి వుంది. నాకేసి తిన్నగా చూడండి... నేను ఆ కాంతిని ఎంతవరకూ తట్టుకోగలనో చూడాలని వుంది."

ఆమె వెనక్కి తిరిగింది చురుగ్గా.

"అదీ! అలా కోపంతో ఆ కళ్ళు మెరుస్తుంటే కవిత్వ మెవరికైనా అబ్బుతుంది."

ఉన్న కోపం కాస్త కరిగిపోయి ఫక్కున నవ్వింది రేఖ.

"ఎలాగైన ఆడదానివనిపించుకొన్నావ్–ఐనా హృదయమంతటితో అలా నవ్వడం ఎంతమందికి చేత నవుతుంది" నవ్వుతూ అన్నాడు శేఖరం.

"నాతో కవిత్వం మాట్లాడక తిన్నగా మాట్లాడకూడదూ? అర్థమైనా అవుతుంది."

"ఐతే చెవులో చెప్తా."

ఒక్క క్షణం దూరాన్నించి చూసింది.

మరుక్షణం దగ్గర కొచ్చింది.

ఆమె చేతి నతడు తన చేతిలోకి తీసుకున్నాడు అతని వేళ్లు వణుకుతూన్న ఆమె వేళ్ళని తాకుతున్నాయి.

అతని ఊర్పు ఆమె చెంపల్ని కాలుస్తోంది.

అతని పెదవు లామె చెక్కులపై ఆనీ ఆననట్లు ఆనాయ్.

చెంప చెళ్లుమంది

గాజులు గలగల మన్నాయి.

గాజు ఒకటి పగిలి కిందపడి మిగతా ముక్క అర్ధ చంద్రాకృతిలో ఆమె చేతి నంటి పెట్టుకొనివుంది

శేఖరం కంగారు పడలేదు. చెంప తడుముకొన్నాడు.. క్షమాపణ కోర లేదు–కోరవలసింది ఆమె అన్నట్టుగా వున్నాయతని చూపులు.

కుర్చీలో కూచుని నిశ్శబ్దంగా సంధ్యకేసి చూస్తున్నాడు.

"ఎలాగైనా ఆడదానివనిపించుకొన్నావ్" అన్నాడు శేఖరం కొంచెం క్రితంసేపు, మళ్లీ ఈ సారి అనిపించుకొంది. ఆ 'వీక్ నెస్' స్త్రీలలో సహజం.

"కోపమొచ్చిందా.. అంత సులభమనుకున్నావా?" అంది దగరకొచ్చి ఎరుపెక్కిన చెంప చూస్తూ.

"ఆడదాని హస్తాలు మృదువనుకోవడమే కాని–వాటి దెబ్బతింటే కాని నిజం బైట పడదు"

నవ్వు ఆపుకోలేక పోయింది రేఖ "మరి నా హస్తాల మృదుత్వం ఓనాడు వర్ణించావే"

"అదంతా ఊహ–ఇది అనుభవం" అంటూ లేచి వెళ్లిపోయాడు.

వెళ్ళిపోతూ వెనక్కి తిరిగి చేత్తో చెంప నిమురుకున్నాడు.

చేతులు చూసుకొని విరిగిన గాజుని చేసు నుండి తీసి పారేసింది రేఖ

గాజు గీసుకొని రక్తం చారలా పాకింది.

## 4

శేఖరం గురించి ఆలోచించినకొద్దీ రేఖకి అతను దూరమై పోతున్నాడు అతనిలో పెద్ద ఆకర్షణేం లేదు - అది రేఖకి బాగా తెలుసు మరి ఎందుకు తనంత చనువిచ్చింది.

అతను ఆమె వెంట ఏనాడూ తిరగలేదు. ఒక్క లెటర్ రాయలేదు. ఎదురుగా వచ్చి అనుకున్నది మాట్లాడేవాడు.

కొంచెం దూరం పోయాడు.

దెబ్బ తిన్నాడు.

తమ పరిచయం సింహావలోకనం చేసికొంటే అంతకంటే కొత్త ఏం కనపళ్ళేదు—రేఖకి.

ఆ తర్వాత ఆమె అతన్ని రావద్దనలేదు—అతను మానలేదు

దసరా శెలవులు వచ్చాయి

"ఎప్పుడు వస్తున్నారు మీవూరు"

"రెండురోజుల్లో"

"వచ్చేటప్పుడు చక్కని కథ వొకటి రాసి పట్టావాలి."

"ఇక రానేమో ఈవూరు" దూరంగా చూస్తూ అన్నాడు శేఖరం.

"ఏం?"

"ఇక్కడ వుండవలసిన అవసరం కనిపించడం లేదు." అంటూ వెళ్ళిపోయాడు

రానన్న శేఖరం శెలవలవగానే వచ్చాడు. మనిషిలో నీరసం బాగా కనబడింది.

"రానన్నవారు వచ్చారే?"

శేఖరం మాట్లాడలేదు.

"మౌనవ్రతమేమైనా పట్టారేమిటీ?" అంది రేఖ సన్నగా నవ్వుతూ.

"లేదులెండి. ఈ శెలవల్లో మా నాన్న పోయారు. పెద్దవాణ్ణి నేనేగదా—ఏదో జీవనోపాధి చూసుకోవద్దూ, ఈ చదువు పూర్తి చేసి" చాలా తాపీగా చెప్పాడు

అంత నిబ్బరంగా మాట్లాడేవాడికి ఎలా సానుభూతి పల్కాల్లో రేఖకి తెలీలేదు.

"మా ఇంటికో సారి సాయంత్రం రండి. నాకూ ఏం తోచడంలేదు—నాన్నా అమ్మా ఏదో పెళ్ళికి వెళ్ళారు" అంది సంభాషణ మార్చాలని.

సాయంత్రం శేఖరం చేత్తో ఓ పుస్తకం, ఫైలుతోసహా వచ్చాడు.

"ఏమిటా పుస్తకం?"

"ఏస్ట్రాలజీ"

"మీకు వచ్చా?"

"ఏదో హాబీ"

"అయితే నా చేయి చూసి చెప్పండి" అంది చేయిచాస్తూ.

ఆమె చేయి చేతుల్లోకి తీసికొని "ఈపిల్ల ఈ చేతో ఓరోజున చచ్చేటట్టు ఒకణ్ణి కొడుతుంది" అన్నాడు శేఖరం సీరియస్‌గా.

"మళ్లా కొడుతుందా?—ఓమాటు వుందిగా."

"మళ్ళా కాదు...ఒక్కసారే పీలవుతుందామెకు."

"మరి అంత జ్యోతిషం తెలుసున్నవారు వళ్లు జాగ్రత్తలో ఎందుకుంచుకున్నారు గారో!"

"జ్యోతిష్కుడు ఇతరుల సంగతి చెప్పగలడు గాని తన సంగతి తెలిసికోలేడు"

"సరే లెండి కాని నా సంగతి చెప్పండి పోనీ"

"త్వరలోనే వివాహ యోగముంది"

"ఆహా! అలాగా!"

"ఇద్దరు పిల్లలు"

"సరే లెండి...చాలిక జ్యోతిషం. ఏం రాశారు ఈ శెలవల్లో?"

"ఈ చేతులెంత సున్నితంగా వున్నాయో చూడ్డానికి" అన్నాడు శేఖరం చేయి వదలకుండానే

"చూడ్డానికి మాత్రమేనా?"

"కాకపోతే — వాట్ల ధాటి చవిచూశానుగా"

ఏదో తప్పు చేసినట్టుగా ఫీలయింది ఆ మాటతో రేఖ. అతను ఎడమ చేత్తో ఆమె చెయ్యి పట్టుకొని కుడిచేత్తో ఆ రేఖలు చూస్తున్నాడు.

చేయి తీసేసుకోలేక పోయింది రేఖ-అది మొదట గ్రహించినవాడు శేఖరం

తల ఎత్తి సూటిగా చూసిందామె.

"ఆ కళ్ళలో ఎంత అమాయకత్వముందనీ..." అంటూ శేఖరం ఆమె కళ్ళల్లోకి చూశాడు.

అతని చేతుల్లో ఆమె చేతులు.

ఆమె కళ్ళల్లో సూటిగా అతని చూపులు.

ఆమె అలావుండి పోయింది.

అతడు ఆమె దగ్గరగా జరిగి ఆమె వదనాన్ని తన రెండు చేతుల్లోకి తీసుకున్నాడు. రేఖ చైతన్య విహీనంగా వుండిపోయింది... ఏదీ ఆలోచించుకోలేని పరిస్థితి...ఇప్పటికే ఆలస్యమయి పోయింది. లొంగిపోతున్నట్టుగా ఫీల యింది—దూరంగా జరగడానికి ప్రయత్నిస్తూ.

కింద తలుపెవరో ధడా ధడా బాదుతున్నారు.

దిగ్గున లేచి విడిపించుకొంది...కోపంగా చూస్తూ. కంగారుగా వున్నాడు శేఖరం. "ఎవరై వుంటారు?" అన్నాడు.

"ఏమో. చూస్తానిప్పుడే"

"మీ నాన్నగారూ వాళ్ళూనేమో?"

"అవుననుకుంటూ...ఈ సాయంత్రం వస్తామన్నారు" అంటూ కిందికి దిగి వెళ్ళింది.

"మా అక్కయ్య మీకీ పత్రిక ఇవ్వమంది" అంటూ ఓ పదేళ్ళ కుర్రాడు పత్రిక ఇంట్లో పడేసి పరుగెత్తి వెళ్ళిపోయాడు.

పైకొస్తూ రేఖ అనుకుంది "ఈ సారైన శేఖరానికి తగిన బుద్ధి చెప్పాలి."

పత్రికతో పైకొచ్చిన రేఖకి శేఖరం కనిపించలేదు. ఆశ్చర్యంతో చుట్టూ చూసి కిందికి వెళ్ళింది—వంటగది తలుపు తెరిచిఉందిన దొడ్డివేపు తలుపూ తెరిచే వుంది. దొడ్లోకి వెళ్ళి తలుపు వేసికస్తూ అతని ప్రవర్తనకామె ఆశ్చర్యపడింది. "నాన్నా వాళ్లూ వచ్చారనుకొని ఇలా వెళ్ళిపోయాడన్న మాట."

ఇంట్లోకి వస్తూ వంగి గులాబీ మొగ్గ కోస్తుంటే పక్కగా చిన్న పుస్తకం కనిపించింది. చప్పున తీసి తిరిగేసింది...శేఖరం డైరీ—'ఆఖంగారులో వెళ్ళి పోతూంటే జారిపోయిందన్నమాట' అనుకొంది రేఖ మెట్లెక్కి పైకి వెళ్ళి శేఖరం ప్రవర్తనకి ఆశ్చర్యపోతూ యాదాలాపంగ డైరీ తిరగేస్తుంటే 'రేఖ' అన్న పేరు కన్పించింది.

అతని డైరీలో తన పేరు ఎందుకుంది? చూడనా మానవా అనుకొని తనకి సంబంధించినదే గదా అని చదవబోయింది

ఒకసారి బుద్ధి చెప్పినా వినక మళ్ళా తప్పుగా ప్రవర్తించిన శేఖరం తన్ని గురించి ఏమనుకుంటున్నాడో?...చూడాలి! తప్పేమిటి?—తనకి సంబంధించినదే గదా!

జూలై 25: రేఖతో పరిచయం. ఆమె అందం కొట్టొచ్చినట్టుగా వుంది. అది నేను 'నోట్' చేసుకున్నట్లు ప్రవర్తించాను. సాయంత్రం టీకి రమ్మని ఆహ్వానం...వస్తానని వెళ్ళలేదు. అలా మొదటిసారి బెట్టు చేస్తేనే ఆమె తోవలోకి వస్తుంది...

జూలై 26: క్లాసులో నిన్న రాకపోవడానికి కారణం చెప్పలేదు. నన్ను గురించి ఓ విధమైన 'కాంప్లెక్స్' ఆమెకు కలిగితేనే మనమనుకున్నది సానుకూల పడుతుంది...

ఆత్రుత హెచ్చి మిగతా పేజీలు తిరగేసింది.

ఆగస్టు 17: ఆమె అందాన్ని వర్ణించి ఆమె కళ్ళలోకి చూశాను. తన అందం ఓ పురుషుడి నోటంట విన్న స్త్రీ అతనికి లొంగకేం చేస్తుందన్న ధైర్యంతో దగ్గరగా తీసికొంటె...చెంప పెట్టు పెట్టింది—కొట్టినా స్త్రీ సహజమైన మార్దవంతో ఒరిజినల్ స్థాయికి దిగిపోయింది. ఐనా లొంగకేం చేస్తుందిలే...

మిగతా రోజుల సారాంశం: ఏలాగా కొంతకాలానికి మచ్చిక చేసుకుంటె లొంగిపోతుంది - అనుమానం లేదు. దొరుకుతుంటా

# ★ జీవితపు విలువలు ★

లేదా అన్న ప్రశ్నే లేదు. పెళ్ళిచేసికోమంటుందా—పిల్ని, పిల్లతో పాటు లక్షల కొద్దీ—ఏదైనా మంచిదే. కొంచెం జాగ్రత్తగా అల్లుకురాగలుగుతే దొరికిందన్నమాటే! ఇలాంటివాళ్ళు మనకో లెక్కా...!"

ఆ తర్వాత ఆమె ఇక చదవలేకపోయింది.

ఎంత హీనంగా ఆలోచిస్తున్నాడు!

మానవత్వమనేది లేదేమో ఈ మనిషిలో!

పేదకవిత్వం రాస్తాడు-ఎంత కల్మషముందీ ఆ మనసులో!

పిల్ల దొరికినా, ఆస్తి దొరికినా - ఏదైనా మంచిదేట!

ఇక ఆపైన ఆమె ఆలోచించలేక కన్నీరు కారుతున్న కళ్ళని పెద్దవిచేసి అస్తమిస్తున్న సూర్యుని చూస్తూ వుండిపోయింది."

5

...రంగారావు చాల ఆశ్చర్యపడ్డాడు. శశిరేఖ ఇంత చక్కని కథలు రాస్తుందని అతనికింతవరకూ తెలీదు.

తన భార్యలో ఎంత నైపుణ్యముంది! ఈ సంవత్సరంలోనూ తనకేనాడు తెలీదే!!

"ఏవిటే చదువుతున్నారు" పలకరించి శశిరేఖ అడిగింది.

"అవును కాని శశీ! నువ్వు కథలు రాస్తావని ఎన్నడూ చెప్పలేదే" ఆశ్చర్యపోతూ అడిగాడు రంగారావు.

"కథలా?"

"అమ్మ దొంగా! ఏం తెలివట్టు అంటున్నావే. కథ ఇంకా పూర్తి చెయ్యలేదే... శేఖరం ఏమయ్యాడు?"

"ఏవీ ఆ కాగితాలు...ఊ...మరే... ఏదో తోచక రాశాను - మీ రెప్పుడు చూశారు?"

భార్య వదనంలో ఆత్రుతకి కొద్దిగా చలించాడు రంగారావు.

"రేపు నీ పుట్టినరోజు గదూ...రాణీగారికి నచ్చే లేతమబ్బు రంగుచీర తీసుకువద్దామని 'డబ్బెక్కడపెట్టేవంటే' బీరువాలో వుందన్నావు పొద్దుట. డబ్బుకోసం చూస్తుంటే ఈ కాగితాలు కనబడ్డాయి-చదివాను. సరేకాని...కథ ఎలా పూర్తిచేస్తావ్"

"కథేనా...మీరే చెప్పండి" అంది శశి.

"రాసిందానివి నీకే తెలియాలికదా..."

"సరే లెండి కథకేముచ్చె కాని-ఇంట్లో పనుంది" అంటూ వెళ్ళిపోయింది. శశి, ఉన్నట్టుండి ఓ ఆలోచన తట్టింది రంగారావుకి.

"సరే కాని రేపు మనింటికో ఫ్రెండు టీకి వస్తాడు" అన్నాడు ఇంట్లోకి వెళ్ళి రంగారావు.

"ఎవరు?"

"మా ఆఫీసులో క్లర్కు"

"మీ మేనేజరుగారింటికి క్లర్కు రావడం చాలా కొత్తగావుందే-పేరు?"

"అతనో రచయిత...ఆఫీసులో చంద్రం అంటారు. ఆ రచయితని నీకు పరిచయం చేయాలని"

"అలాగే."

* * *

టీ సరంజామా అంతా రెడీగా వుంచి "ఇప్పుడే వస్తానని" ఇంట్లోకి వెళ్ళింది శశి.

ఇంతలోనే చంద్రం వచ్చాడు "హలో బాస్" అంటూ ఆ కంఠంవిన్న శశి కొద్దిగా వణికింది.

"శశీ" కేకేశాడు రంగారావు.

గదిలోకొచ్చిన భార్యనిచూసి "చంద్రశేఖరం గారు...రచయిత....శ శి రే ఖ" అని పరిచయం చేసాడు రంగారావు.

నమస్కారం చేయబోయి కొంచెం కంగారుపడి తట్టుకొని "చాలా సంతోషం మిమ్మల్ని కలుసుకున్నందుకు" అన్నాడు చంద్రం.

శశి భర్తకేసి చూసింది...అతను కిటికీలోంచి క్రోటన్సుకేసి చూస్తున్నాడు.

కెటిల్ లోంచి టీ పోస్తూ "నాకు కొంచెం తలనొప్పిగా వుంది. వెరీ సారీ చంద్రం గారూ!" అంటూ శశి ఇంట్లోకి వెళ్ళిపోయింది.

...రాత్రి భోజనాలు మౌనంగా జరిగిపోయాయి. శశిరేఖ ఇంట్లో పనిచూసుకు వచ్చేటప్పటికి రంగారావు నిద్రపోతున్నాడు. సన్నగా ఊర్పు వినపడుతోంది.

అమాయకంగా నిద్రపోతున్న భర్తని చూడగానే ఆమెకి దుఃఖంఆగలేదు...వెక్కి వెక్కి ఏడ్చింది.

"నే నేపాపం చేయలేదు. ఏమీ తెలీని చిన్నతనం...నన్ను క్షమించరూ? దేవసాక్షిగా చెపుతున్నాను — నేను ఏతప్పూ చెయ్యలేదు."

ఆమె భర్తహృదయంపై చేతులు పోకరించింది మెల్లిగా అతను లేవకుండా.

"అంత బాధపడతావెందుకు శశీ. నిజం పూర్తిగా తెలిసింది నాకు-నీ తప్పేంలేదు" అంటూ చేతులు చాచాడు.

భర్త హృదయంపై తల ఆన్చి ఆనందాశ్రువులు రాల్చిందిశశి "ఒక్కసారి క్షమించారనరూ?"

"తప్పుచేసేగదా క్షమించడం - చేయనప్పుడు ఆ ప్రశ్నే లేదు" అన్నాడు ఆమె కన్నీరు తుడుస్తూ.

విచారంతో బరువెక్కిన శశివదనం ఆనంద ప్రపూర్ణమైంది.

"మీలాంటివారు దొరకడం నా అదృష్టం"

"అబ్బో! అప్పుడే మొదలెట్టింది బి. ఎ. తెలుగు పాండిత్యం" అన్నాడు నవ్వుతూ.

"ఉష్! ఆమాటికవద్దు" అందిశశి భర్త నోటిపై వేలుతాకించి.

"అవును కాని...ఆ కథలా పూర్తిచేస్తావ్?"

"మీలోనేవుంది... ట్రాజెడీ ఐనా కామెడీ ఐనా"


"ఇప్పుడు ఏంచెయ్యాలో తెలిసిందిగా" అన్నాడు శశిని దగ్గరిగా తీసుకుంటూ.

"జీవితపు విలువలు తెలుసున్న మీలాంటివారుండగా కథ కామెడీ కాకపోతుందా?" అందిశశి భర్త చేతుల్లో కరిగిపోతూ... ★


పేకలను

ఉత్పత్తి చేయుటలో ఇండియాలో పెద్ద సంస్థ

అందరిజేబులకు సరిపోయే పలురకాలు



ఆకర్షణీయమైన అనేకనమూనాల్లో దొరకును

శాంపుల్సుకు వ్రాయండి!

POPULAR FINE ART LITHO WORKS

SURVODAY MILL COMPOUND, TARDEO, BOMBAY-7.